# క్రీస్తు నామము

## ( The Name of Christ )

క్రొత్త నిబంధన చదువునప్పుడు క్రీస్తునామము అనేక మారులు చెప్పబడి యుండుటలో మనము ఆశ్చర్యపడవచ్చును. పేరు ప్రాముఖ్యము కాదని, పేరులో ఏమియు లేదని కొందరు వాదించుదురు. ఇది కొన్ని నామముల యెడల సత్యమే కావచ్చును గాని, ప్రభువు నామము అట్టిది కాదు ఈక్రింది సంగతులను గమనింపుము:

**1. దేవుని ప్రజలు ఒక క్రొత్త నామమును బట్టి పిలువబడుదురు** (యెష 62:2). మనము క్రొత్త నిబంధనలో చూచిన యెడల సంఘము క్రీస్తునామమును ధరించవలెననియు (రోమా 16:16, 1కొరింధీ 12:13). వ్యక్తిగత సభ్యులు క్రైస్తవులని పిలువబడవలెననియు (అపో.కా.11:26) మనకు తెలియుచున్నది.

**2. కుటుంబ నామము క్రీస్తు నామము.** ఎఫెసీ 3:14,15లో పౌలు ఇట్లు పలికెను:" ఈ హేతువు చేత పరలోకము నందును, భూమి మీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్ళుని ప్రార్థించుచున్నాను".

**3. సంఘము క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెయని చెప్పబడినది.** పెండ్లి కుమార్తె ఆయన పేరును ధరించును (ప్రకటన 21:19), 22:17). క్రీస్తుకు ఒకే ఒక్క పెండ్లి కుమార్తె యున్నది. ఆయన తిరిగి వచ్చినపుడు ఆయన నామమును ధరించిన దాని కొరకు వచ్చును (ఎఫెసీ 5:27).

**4. ఆయన నామము ప్రతి నామమునకు పై నామము.** "అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలు యేసు నామమున వంగు



నట్లును ప్రతినాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ 2: 9-11).

**6. క్రీస్తు నామమందు మనము విశ్వాసముంచవలెను.** ''దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలుసుకొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" (1 యోహా 5:13).

**7. క్రీస్తు నామమును ఒప్పుకొనవలెను** ''ప్రభువు నామమును ఒప్పుకొను ప్రతివాడు దుర్నీతి నుండి తొలగిపోవలెను" (2తిమో 2:19).

**8. మారుమనస్సు పొంది క్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలెను.** ''మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు'' (అపో.కా. 2:38).

**9. ప్రభువు నామమున ఆరాధనకు కూడు కొనవలెను.** "ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని" క్రీస్తు చెప్పెను (మత్తయి 18:20).

**10. సమస్తమును ఆయన నామమున చేయవలెను.** "మరియు మాటచేత గాని, క్రియచేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి" (కొలస్స 3:17).

**11. నీతిమంతులు ఆయన నామమును బట్టి హింసింపబడుదురు.** "మీరు నా నామము నిమిత్తము అందరి చేత ద్వేషింపబడుదురు. అంతము వరకును సహించినవాడు రక్షింపబడును" (మత్తయి 10:22).

**12. క్రీస్తు నామమున ప్రార్థన చేయవలెను.** "మీరు నా నామమును దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమ పరచుటకై దానిని చేయును" (యోహా 14:13).

**13. క్రీస్తు నామమును దూషించకూడదు,** "మీకు పెట్టబడిన శ్రేష్టమైన నామమును దూషించువారు వీరేగదా?" (యాకోబు 2:7).

**14. పాపక్షమాపణ క్రీస్తు నామమున దొరకును.** "చిన్నపిల్లలారా, ఆయన నామమున బట్టి మీ పాపములు క్షమించబడినవి గనుక మీకు వ్రాయుచున్నాను" (1యోహా 2:1).

**15. ఆయన నామమున కృషి చేయవలెను.** "నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి ఆలయులేదనియు నేనెరుగుదును" (ప్రకటన :3).

**16. క్రీస్తు నామము ద్వారా నిత్య జీవము కలుగును.** "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్ము నట్లును నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను" (యోహా 20:31).

ఇప్పుడు క్రీస్తు నామము ఎంత ప్రాముఖ్యమైనదో నీవు తప్పక గ్రహించి యుందువు. అది నిజమయిన యెడల నీవు, నేను వ్యక్తిగతము గాను, సంఘము గాను, క్రీస్తునామమును ధరించుట అత్యవసరమని నీవు గ్రహింపగలవు. నేను క్రీస్తు సంఘ సభ్యుడను గనుక క్రైస్తవుడను మాత్రమే. నీ సంగతి ఏమి? నీవు బైబిలు నందు చదువగల సంఘసభ్యుడవా? నీవు క్రైస్తవుడవా లేని యెడల ఈనాడే అట్లగుము.

**-జె.సి. ఛోట్**

సత్యవాక్కును మీ
బంధువులకు, మిత్రులకు
పరిచయం చేయండి



# పేరులో ఏమున్నది?

## ( What is in a Name ? )

బ్యాంకులో చెక్కులు మార్చు నపుడు పత్రములు వ్రాయునప్పుడు ఆస్తుల విషయములోను, పేరుకు చాల ప్రాముఖ్యతవున్నది గదా? ఆత్మీయ విషయములలో గూడా పేరునకు చాలా ప్రాముఖ్యత యున్నది. దేవుని బిడ్డలందరును, క్రీస్తుపేరట నామకరణ చేయబడ్డారు. (ఎఫెసీ 3:14-16) ఇది నిజవేకదా! అయిన యెడల మతశాఖల పేర్లను ధరించి, ఈ నామమునకు భేదములు పుట్టించుటేల? ఇది కేవలము మనుష్యుల కల్పన మాత్రమే. "క్రైస్తవుడు" అనునది మిక్కిలి శ్రేష్టమైన పేరుగా యాకోబు 2:7లో చెప్పుచున్నాడు. "క్రైస్తవుడు" అను పేరునకు ముందుగాని వెనుక గాని యితర పేర్లను చేర్పించుట చేయకూడనిపని. ఈనామములోనే మనకు రక్షణ (అపో.కా.412). ఈ నామములోని మనము బాప్తీస్మము పొందితివిు (అపో.కా. 2:38). మొదటి శతాబ్ధములో శిష్యులు "క్రైస్తవుల"ని మాత్రమే పిలువబడిరి (అపో.కా. 11:26). క్రైస్తవుడుగా మాత్రమే మనము బాధ అనుభవించు టకు అర్హులము (1 పేతురు 4:16). ఆయన నామము ధరించుటవలన క్రైస్తవులు తృణీకరింపబడుదురు (మత్తయి 10:22). మొదటి శతాబ్ధములో ఆయనను గౌరవించు టకై ఆయన నామమును శిష్యులు ధరించిన ఎడల, ఇప్పుడును అదే విధముగా మనము ఎందుకు గౌరవించలేము? మనుష్యుల పేర్లను ఎందుకు ధరించవలెను? మతసంస్థల పేర్లను ఎందుకు ధరించవలెను? ఇవన్నియు మనుష్యుల ఆలోచనలే, అట్టి పేర్లను క్రైస్తవులు ధరించుట ఆత్మీయముగా చాల అపాయకరమైన సంగతి "మీరెక్కడివారో మిమ్మును ఎరుగను (లూకా 13:27)" అని యేసుక్రీస్తు వారిచేత అనిపించు కొందుమా?

**బి. ఆనందరావు**
గుడిపూడి -6301403850